# BBC LEARNING ENGLISH

## English Together

## Eat your leftovers!

*This is not a word-for-word transcript*

**సౌమ్య**

హలో బాగున్నారా? English Together కార్యక్రమానికి స్వాగతం. ప్రస్తుతం చర్చల్లో ఉన్న ఏదైనా ఒక అంశం గురించి మీరూ మాట్లాడాలనుకుంటున్నారా? దానికి ఉపయోగపడే భాషను మీరిక్కడ నేర్చుకోవచ్చు. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ ...

**Tom**

Hi everybody, I'm Tom! Welcome to today's episode of English Together.

**Phil**

Hi! I'm Phil.

**Tom**

Uh, so, Phil, are you going to eat the rest of that sandwich?

**Phil**

Uh, no, you can have it if you want!

**Tom**

Great! Thanks!

**సౌమ్య**

You know, in a lot of places it would be considered impolite to eat someone else's leftover food! 'Leftover' అంటే మిగిలిపోయిన. మన దేశంలో, మనిళ్ళల్లో మిగిలిపోయిన ఆహారాన్ని తరచుగా భిక్షకులకు వెయ్యడం లేదా పనిమనుషులకు ఇవ్వడం చేస్తుంటాం. ఏదైనా వేడుకలు లేదా పార్టీలలో ఒక్కోసారి చాలా ఆహారం మిగిలిపోతూ ఉంటుంది. దాన్ని పారబోయకుండా, ఆకలిగొన్నవారికి అందించడం మంచిదన్న స్పృహ ఈ మధ్యే మొదలయ్యింది. రెస్టారంట్లలో కూడా రోజు చాలా ఆహారం మిగిలిపోతూ ఉంటుంది. కొన్ని ప్రైవేట్


© British Broadcasting Corporation 2018

సంస్థలు ముందుకొచ్చి ఇలా మిలిగిపోయిన ఆహారాన్ని సేకరించి, ఆకలితో ఉన్నవారికి అందిస్తున్నాయి. ది బెటర్ ఇండియా పేరుతో కొందరు ఔత్సాహికులు దాదాపు 20 నగరాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**Tom**
Why? There's nothing wrong with eating leftovers.

**Phil**
Why don't you just buy your own sandwich!

**Tom**
Because, Phil, there's perfectly good food here that you're just going to waste it!

**సౌమ్య**

ఆహారపదార్థాలు వృథా అవ్వడం గురించి మాట్లాడుకుంటున్నాం కదా! దీనికి సంబంధించిన ఒక క్విజ్ చూద్దాం. The U.N. food and agricultural organisation, (FAO) ప్రకారం మొత్తం ప్రపచంలో ఏడాదికి ఎంత శాతం ఆహారం వ్యర్థమవుతోంది?

a) 10%
b) 20 %
c) 30 %

వింటూ ఉండండి. జవాబు తరువాత చెబుతాను.

**Phil**
Wow! That's a lot, whatever the answer!

**Tom**
Well, Phil, you were just about to throw away your leftover sandwich!

**సౌమ్య**

'Throw away' అంటే పారబోయడం. Why throw it away when Tom could eat it? మిగిలిపోయిన ఆహారాన్ని వృథా చెయ్యకుండా తమకు తెలిసిన లేదా చుట్టుపక్కలున్న సమూహాలలో పంచడానికి ఒక కొత్త

smartphone app వచ్చిందిట! దాని గురించి BBC Radio Wales లో Jason Mohammad  వివరిస్తున్నారు. విందాం.

**Jason**
Now a new smartphone app has launched in Cardiff which basically allows you to share any spare food. You take a picture of your unwanted grub, you upload it to the app and people then can decide if they want it or not. But would you eat a stranger's leftovers? Our reporter Llinos Pritchard has been asking some of Radio Wales' listeners in Bangor.

**Llinos**
Would you yourself be prepared to share your leftover food with your neighbour?

**Guest**
Yeah definitely, if you know your neighbour, and you know where it's coming from.

**Tom**
So, you see Phil, you don't need to throw away your leftovers!

**Phil**
Maybe. It seems a bit unhygienic to me, to eat somebody else's leftovers.

**సౌమ్య**
'Unhygienic' అంటే అపరిశుభ్రమైన లేదా అనారోగ్యకారకమైన అని అర్థం. But they said that with the app you can see where your food comes from.

**Phil**
Well, that doesn't mean it's hygienic! I don't know how my neighbours cook, so how can I trust their hygiene?

**Tom**
Oh Phil! Don't be so sensitive! My point is that food is a valuable resource that shouldn't be wasted. I think we need to create a more sustainable way of eating.

**సౌమ్య**
Right! 'Sustainable' అంటే స్థిరంగా ఎక్కువ కాలం సాగేది. ఆహారం ఎక్కువ మొత్తంలో మిగిలిపోతే మనకు


© British Broadcasting Corporation 2018

తెలిసిన సమూహాలలో పంచొచ్చు లేదా ఈ దిశగా పనిచేస్తున్న సంస్థలకు అప్పగించొచ్చు. అంతేకాకుండా, కూరగాయతొక్కలు, కుళ్ళిపోయిన కూరలు, పండ్లు మొక్కలకు ఎరువుగా వాడుకోవచ్చు.

**Phil**
Well, I'm sure most people would agree that it's unsustainable to produce more than we need. We do live in a throwaway society, though!

**Tom**
You know, I actually agree, Phil! And, a note for our listeners. The action, to throw away, can also be used as a describing word, and the describing word is pronounced 'throwaway'. So the action is 'to throw away' and the describing word is 'throwaway'.

**సౌమ్య**
Thanks Tom. 'Throw away' అంటే పారబోయడం. పారబోయడం అనే పనిని చెప్పడానికి ఇంగ్లిష్‌లో ఇంకో పదం ఉంది. దాన్ని 'throwaway' అని పలకాలి. ఈ పదాన్ని సులువుగా పారవేయగలిగే వస్తువులకు వాడతాం. Finding ways to recycle throwaway food can definitely help sustain our eating habits! Which is exactly what the app is trying to do, right?!

**Tom**
Exactly! Having extra food is something we can capitalise on!

**సౌమ్య**
'To capitalise on' అంటే బాగా వినియోగించడం. ఈ సందర్భంలో, మన క్విజ్‌కు జవాబు ఏమిటో చూద్దాం. సర్వే ప్రకారం, ప్రపంచంలో ఏడాదికి 30% ఆహారం వృథా అవుతోందిట.

**Tom**
Wow! Goodness! It's so wasteful to squander a resource like that. That is so much food!

**సౌమ్య**
'To squander' అంటే దుబారా చెయ్యడం లేదా వృథా ఖర్చు. It's definitely annoying when people squander.


© British Broadcasting Corporation 2018

**Phil**
You know what else is annoying?

**Tom**
What?

**Phil**
People pretending that they're capitalising on extra food, when really, they are just too mean to buy their own sandwich!

**Tom**
Oh Phil! I already told you, it's called sustainable eating! If you're not going to eat the sandwich then I will eat it.

**Phil**
You're unbelievable, Tom!

**సౌమ్య**
ఓహో...వీళ్ళు, మళ్లీ మొదలెట్టారు! సరే, ఈ విషయంపై మీ అభిప్రాయం ఏంటో చెప్పండి. ఆహారం వ్యర్థమవ్వకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి? చౌకైన ఆహారం పెద్ద మొత్తంలో ఉత్పత్తి చెయ్యడం వల్ల సమస్య తీరుదంటారా? మనం ఆహారాన్ని దుబారా చేస్తున్నామనుకుంటున్నారా? ఆహారాన్ని పునరుపయోగించడం... 'recycling' మీద మీ అభిప్రాయం ఏమిటి? ఇవాళ నేర్చుకున్న మరి కొన్ని పదాలు చూద్దాం. 'Commodity'...వస్తువు, 'squander'...దుబారా చెయ్యడం/ వృథా ఖర్చు, 'leftovers'...మిగిలిపోయినవి. మీ ఇంట్లో లేదా ఏదైనా వేడుకలో మిగిలిపోయిన ఆహారాన్ని మీరేం చేస్తుంటారో మాతో చెప్పండి.
Thanks for joining us and see you next week for more English Together. Bye!


© British Broadcasting Corporation 2018